News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :137 | ఖమ్మం | బుధవారం, జూలై 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# రెవెన్యూ మంత్రి ఇలాక లో కబ్జా కోరులు

- మంత్రి ఆదేశాలను తుంగలో తొక్కుతున్న అధికారులు
- ఆదేశాలు ఇచ్చి పది రోజులైనా కదలని అధికార యంత్రాంగం
- కబ్జాకు యత్నిస్తున్నారని తెలిసి పరుగులు తీసిన అధికారులు
- 14 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందంటున్న స్థానికులు
- 5 ఎకరాలు మాత్రమే ఉందంటున్న రెవెన్యూ అధికారి

సి కె న్యూస్ ప్రతినిధి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 101 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమిని కొందరు ప్రయివేటు వ్యక్తులు కబ్జా యత్నిస్తున్నారని అట్టి భూమిని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గత నెల 20 న స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్థానికులు వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆ భూమి యొక్క సరిహద్దులు ఏర్పాటు చేసి వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు పూర్తి భూమి తేలిన తరువాత జిల్లాలోని అత్యంత ఆధునిక పరికరాలతో పార్కు ఏర్పాటు చేస్తామని స్థానిక ప్రజలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ నిచ్చారు.

వివరాలు 2లో..



సి కె న్యూస్ ప్రతినిధి
స్థానిక తహాశీల్దార్ ని వివరణ కోరగా మంత్రి ఆదేశాలు అందాయని సర్వే చేయిస్తున్నామని సర్వే రిపోర్ట్ రాగానే మంత్రి కి అందజేస్తామని తెలిపారు .కానీ అక్కడ 101, సర్వే నెంబర్లో ఐదు ఎకరాల భూమి మాత్రమే ఉందన్నారు భూమిచుట్టు ఫెన్సింగ్ వేస్తున్న విషయం తెలిసి మా సిబ్బంది తో కలిసి వెళ్లి ఫెన్సింగ్ ను అడ్డుకున్నామని ఇది ప్రభుత్వ భూమి అని ఈ భూమి మీదైతే దానికి సంబంధించినటువంటి పత్రాలను తీసుకొని తహాశీల్దార్ కార్యాలయనికి రావాలని తెలిపామన్నారు కానివారు సాయంత్రం 3 గంటల వరకు ఎవరు కూడా రాలేదని ఒకవేళ వస్తే పరిశీలిస్తాం అన్నారు.

రాంప్రసాద్ తహసీల్దార్ ఖమ్మం రూరల్



# తెలంగాణ రైతుకు.. కేసీఆర్ మరణశాసనం

- మన నీటిని ఏపీకి తాకట్టు పెట్టారు
- 2015లో కృష్ణా నీటిని రాసిచ్చారు
- 811 టీఎంసీలకు 299 టీఎంసీలు చాలన్నారు
- 2016లో గోదావరిలో 3000 టీఎంసీల వరద నీరుందన్నారు
- చంద్రబాబు గోదావరి నీటి వినియోగంపై సర్వే చేపట్టినా వ్యతిరేకించలేదు
- జగన్‌ను ఇంటికి పిలిచి గోదావరి నీటితో రాయలసీమ సస్యశ్యామలం అన్నారు
- భారాసను బతికించడానికి కిషన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు
- బనకచర్లపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం



కృష్ణా, గోదావరి జలాలను కేసీఆర్, హరీశ్‌రావులు ఆంధ్రప్రదేశ్‌కు తాక ట్టుపెట్టి.. తెలంగాణ రైతులకు మరణ శాసనం రాశారని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 811 టీఎంసీలలో తెలంగాణకు 555 టీఎంసీలు రావా ల్సి ఉండగా.. 299 టీఎంసీలు చాలని 2015లో వారిద్దరూ రాసిచ్చా రన్నారు. గోదావరిలో 3,000 టీఎంసీల వరద నీరు సముద్రంలోకి వెళ్తోందని, ఈ నీటిని రాయలసీమకు

వివరాలు 2లో..

### భాజపా సహాయ నిరాకరణ

గత 11 ఏళ్లుగా నీటి సమస్యలపై భాజపా ఏ నిర్లక్ష్యం చూపిందో ఇప్పుడూ అదే కొనసాగిస్తోంది. భారాసను బతికించడానికి భాజపా పరోక్షంగా సాయం చేస్తోంది. కాంగ్రెస్ నేతలంతా ఆపార్టీపైనే దృష్టి పెట్టాలి. కిషన్‌రెడ్డి మాట్లాడే ప్రతిమాట కేటీఆర్ కార్యాలయం నుంచి వచ్చిందేనని నేను చెబుతున్నా. మేం వెళ్లి కిషన్‌రెడ్డిని కలిసి తెలంగాణ సమస్యలను వివరిస్తే.. ఏ రోజూ మమ్మల్ని ఏ కేంద్ర మంత్రి వద్దకూ తీసుకెళ్లలేదు. నీటి సమస్యల పరిష్కారానికి ఇరురాష్ట్రాల మధ్య పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టనట్లు చూస్తోంది. ఏపీ నేతలు వారి రాష్ట్రానికి చెందిన సమస్యల గురించి కేంద్రంలో ప్రతి ఒక్కరినీ కలుస్తుంటే కిషన్‌రెడ్డి ఒక్క పనీ చేయకుండా సమస్యలు కొనసాగాలని చూస్తున్నారు. ఏపీ ప్రభుత్వం ముందుకొచ్చి తెలంగాణకు సహకరించాలి.

# పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

- పార్టీ అంతర్గత అంశాలపై స్పందించిన కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు
- రెండు పార్టీలు అవినీతి, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని దోచుకున్నాయని ఆరోపణ
- మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని భారాస అప్పుల్లోకి నెట్టిందని విమర్శ
- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఫైర్



కొత్త అధ్యక్షుడి ఎన్నిక విష యంలో పార్టీ అంతర్గత అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. బీజేపీలో పదవులు ముఖ్యం కాదని ఆయన అన్నారు. "రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరున్నా ఫర్వాలేదు. మన పార్టీకి కార్యకర్తలే నిజమైన నాయకులు, వాళ్లే మన బలం. నాయకత్వంలో ఎవరున్నా అందరూ ఐక్యంగా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. రామచందర్‌రావు నాయకత్వంలో నేతలంతా కలిసికట్టుగా పనిచేయా లని సూచిం చారు. అందరూ సమష్టిగా పని చేసి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గోషామహల్ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ కన్నుమూత

- సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మరణం
- హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచిన పట్టాభిరామ్
- ప్రముఖ ఇంద్రజాలికుడిగా, సైకాలజిస్టుగా గుర్తింపు
- వ్యక్తిత్వ వికాస ప్రసంగాలతో తెలుగువారికి సుపరిచితులు



పముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశా లి బీవీ పట్టాభిరామ్ (75) కన్నుమూశారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. తన మాటలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపిన పట్టాభిరామ్ ఆకస్మిక మరణం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.బీవీ పట్టాభిరామ్ కేవలం వ్యక్తిత్వ వికాస నిపుణుడిగానే కాకుండా, పేరుగాంచిన ఇంద్రజాలికుడిగా, మానసిక నిపుణుడిగా కూడా తెలుగు ప్రజలకు సుపరిచితులు. అనేక పుస్తకాలు, టెలివిజన్ కార్యక్రమాలు, వేలాది ప్రసంగాల ద్వారా ఆయన సమాజంలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారు. క్లిష్టమైన మానసిక శాస్త్ర అంశాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సులభమైన శైలిలో వివరించడం ఆయన ప్రత్యేకత.

# పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు నమోదు

- బీజేపీ నేత అన్నామలై, హిందూ మున్నాని నేతలపైనా కేసు నమోదు
- మధురై సభలో కోర్టు నిబంధనల ఉల్లంఘన ఆరోపణ
- విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేశారని ఫిర్యాదు
- భారతీయ న్యాయ సంహిత కింద పలు సెక్షన్లతో ఎఫ్ఐఆర్
- జూన్ 22న మురుగన్ భక్తుల మహాసభలో ఘటన





# రెవెన్యూ మంత్రి ఇలాక లో కబ్జా కోరులు

- మొదటి పేజి తరువాయి

పది రోజులైనా ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించక పోవడంతో ఆ భూమిని కబ్జా చేసి ఫెన్సింగ్ వేసేందుకు కొంతమంది సిద్ధమయ్యారు ఫెన్సింగ్ వేస్తున్న విషయం స్థానిక తహశీల్దార్ కు సమాచారం అందటంతో రెవెన్యూ సిబ్బంది తో కలిసి తహశీల్దార్ అక్కడకు చేరుకుని మీరు ఫెన్సింగ్ వెయ్యొద్దని మీ దెగ్గర ఆ భూమికి సంబంధించిన దస్త్రాలు ఏమైనా ఉంటే తీసుకుని తహశీల్దార్ కార్యాలయానికి రావాలని సూచించారు

**మంత్రి ఆదేశాలను తుంగలో తొక్కుతున్న అధికారులు**

స్థానిక మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన కూడా పది రోజుల వరకు అధికార యంత్రాంగం కదలకపోవడంతోనే కబ్జా చేయటానికి యత్నించారని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారుల రియల్టర్లకు సహకరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వ అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరారు.

**14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందంటున్న స్థానికులు?**

101, 102,105,మరికొన్ని సర్వే నంబర్లలో దాదాపు 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని స్థానికులు సి కె న్యూస్ ప్రతినిధి తో తెలిపారు . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 1976 లో అప్పటి ప్రభుత్వం నిరుపేద ఎస్సి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఎకరం చొప్పున 14 మందికి ప్రభుత్వం భూమిని కేటాయించారని ఆ తరువాత సమరు 2000- 2002 సంవత్సర మధ్య కాలంలో వేరే వ్యక్తి కి విక్రయించారన్న విషయం తెలిసి ప్రభుత్వం అభూమిని ప్రభుత్వ ఆధీనంలో స్వాధీనం చేసుకున్నారని తెలిపారు అప్పటి నుంచి ఆ భూమి కొంత కబ్జా కు గురవుతుందని అభూమిని కాపాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశామని తెలిపారు

కొసమెరుపు ఏంటంటే అక్కడ మొత్తం 14 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని స్థానికులు చెప్పారని గతంలో ప్రభుత్వ భూమి ఎవరికైనా ఇవ్వడం కానీ వేరే వారి వద్ద నుండి స్వాధీన పరుచుకోవడం వంటివి చేసారా అని అడగగా తహశీల్దార్ సమాధానం దాటవేశారు.

ఏది ఏమైనను ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజలకు ఉపయోగపడే విదంగా చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# తెలంగాణ రైతుకు.. కేసీఆర్ మరణశాసనం

- మొదటి పేజి తరువాయి

మళ్లించుకోవచ్చని 2016లో ఎపెక్స్ కౌన్సిల్‌లో చెప్పారని, ఈ విషయాన్ని మినిట్స్‌లో స్పష్టంగా పేర్కొన్నార న్నారు. 2019లో గోదావరి నీటిని మళ్లించి రాయలసీమను రతనాల సీమగా చేయాలని కేసీఆర్ సూచిం చారని తెలిపారు.కృష్ణా, గోదావరి జలాలపై రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కేంద్రం చోద్యం చూస్తోందని, తెలం గాణ హక్కులను కాలరాయడానికి 8 మంది ఎంపీలను భాజపాకు ఇవ్వలేదని విమర్శించారు. భారాసను బతికించడానికి కిషన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరిలో తెలంగాణ హక్కులను రక్షించుకోవడానికి కేంద్రంపై నిరంతరం ఒత్తిడి తేవాలని, పోరాడాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు, శ్రేణులకు ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అబద్ధాలతో నీటి సెంటిమెంట్‌ను రగల్చడానికి ప్రయత్నిస్తున్నారని, అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వాస్తవాలు వివరించాలన్నారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై మంగళవారం ప్రజాభవన్‌లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లకు అవగాహన కల్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**వారి ధనదాహాన్ని తీర్చుకోవడానికే కాళేశ్వరం**

‘‘కేసీఆర్ ధనదాహాన్ని తీర్చుకోవడానికి ప్రాణహిత-చేవెళ్ల పేరు, ఊరు మార్చడంతో పాటు అంచనా పెంచి కాళేశ్వరం చేపట్టారు. రూ.1.50 లక్షల కోట్ల ఈ ప్రాజెక్టులో రూ.లక్షా రెండువేల కోట్ల విలువైన పనిచేసి రూ.96,000 కోట్లు చెల్లించారు. ఇంత ఖర్చు చేసి 50 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారు. కృష్ణా, గోదావరి జలాలను ఏపీకి గతంలో తాకట్టు పెట్టిన కేసీఆర్, హరీశ్‌రావు.. ఆ రాచపుండునే ఇప్పుడు సమస్యగా సృష్టించాలని చూస్తున్నారు. భారాస పునరుజ్జీవానికి నీటి సెంటిమెంట్‌ను వాడుకోవడానికి చూస్తున్నారు. ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటుచేసి ఒకరోజు కృష్ణాపై, మరోరోజు గోదావరిపై చర్చిద్దాం రమ్మంటే భారాస ముందుకు రాలేదు. ఆపార్టీ నేతలది వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ. నదీ జలాలను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లి దోషులుగా నిలబెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ మనుగడ చంద్రబాబుపై ఉంది. చంద్రబాబు ప్రభుత్వ మనుగడ గోదావరి ప్రాజెక్టులపై ఉంది. ఈ లెక్కలన్నీ ఒక్క రోజులోనో, ఒక ఏడాదిలోనో తేలేవి కావు. ఇవన్నీ ప్రజలకు వివరించాలి.

**నాటి సీఎం ఇచ్చిన వివరాలతోనే..**

2016లో జరిగిన ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో గోదావరి నుంచి సముద్రంలోకి 3000 టీఎంసీలు పోతున్నాయని కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశం తర్వాత గోదావరి-పెన్నా అనుసంధానానికి డీపీఆర్ బాధ్యతను వాప్కోస్ సంస్థకు అప్పగిస్తూ చంద్రబాబు నిర్ణయం తీసుకొన్నారు. గోదావరి-పెన్నా మొదటి దశపై 2018లో మరో జీఓ ఇచ్చారు. అప్పుడు కేసీఆర్ ఇచ్చిన వివరాలతోనే గోదావరి జలాలను పెన్నాకు తరలించడానికి మొదటిదశ కింద వాప్కోస్‌తో ఏపీ ప్రభుత్వం సర్వే చేయిస్తే వారు 4 రకాల ఆప్షన్లు ఇచ్చారు. దీనిప్రకారం 400 టీఎంసీలను తరలించడానికి అవకాశం ఉందన్నారు. బనకచర్లలో 200 టీఎంసీలు ఎత్తిపోయడానికి ఇప్పుడు పంపులు పెడుతున్నా.. 300 టీఎంసీలు తీసుకెళ్లేలా విస్తరించడానికి ప్రణాళిక రూపొందించారు. మళ్లీ జగన్ సీఎం కాగానే నాటి ప్రగతిభవన్‌కు పిలిచి పెన్నానది వరకూ గోదావరి జలాలు తరలించవచ్చని కేసీఆర్ చెప్పారు. గోదావరిపై 968 టీఎంసీలను వాడుకోవడానికి మేం ప్రాజెక్టులు కట్టుకున్న తర్వాతే వరద, మిగులు జలాల లెక్కలు తేలతాయి. పోలవరం నుంచి మళ్లించే 80 టీఎంసీల నుంచి 45 టీఎంసీలు తెలంగాణకు ఇవ్వాలి. ఈ నీటిని, మైనర్ ఇరిగేషన్‌లో ఆదా అయిన నీటిని కలిపి పాలమూరు-రంగారెడ్డికి అనుమతి తెచ్చుకోవడానికి ఏపీ సహకరించాలి.

**గోదావరిలో 968 టీఎంసీల వినియోగం తరవాతే..**

గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీలు, ఏపీకి 518 టీఎంసీలని ఉమ్మడి రాష్ట్రంలోనే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కానీ దీనికి తగ్గట్లుగా కేసీఆర్ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను కూడా పూర్తి చేయలేకపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే చంద్రబాబుకు ధైర్యం వచ్చిందని, బనకచర్ల ద్వారా నెల్లూరు వరకూ తీసుకెళుతున్నారని ఇది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలుసని భారాస నేతలు అబద్ధాలు చెబుతున్నారు. తెలంగాణకు కేటాయించిన ప్రకారం 968 టీఎంసీలను, ఏపీలో కూడా 518 టీఎంసీల నికర జలాలను వినియోగించుకోవడానికి ప్రాజెక్టులు కట్టుకున్న తరవాత వరద, మిగులు జలాలు లెక్కతేల్చాలి.

సమ్మక్క-సారక్కకు ఇప్పటివరకు.. నీటి కేటాయింపులు రాలేదు. శ్రీరాంసాగర్‌లో పూడికవల్ల 40 నుంచి 50 టీఎంసీల సామర్థ్యం తగ్గిపోయింది. వ్యక్తులు ఎవరెవరికైనా పరిచయం ఉండొచ్చు. అంతమాత్రాన తెలంగాణ రైతుల హక్కులు తాకట్టు పెడతామా? న్యాయపరమైన అంశాలపై కొట్లాడతాం. కేసీఆర్‌తో పంచాయితీ పెట్టుకోవడం కంటే తెలంగాణ నీటి హక్కులను ఎలా సాధించుకోవాలనే.. దానిపైనే ఈ సమావేశం ఏర్పాటుచేశాం. భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న రామచందర్‌రావుకు శుభాకాంక్షలు చెబుతున్నా. మొదటి సమస్యగా గోదావరి నదీజలాల సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయనను కోరుతున్నా.

**నిర్మాణంలో ఉన్నవి పూర్తిచేస్తే పరిష్కారం దొరికేది**

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు భారాస పూర్తిచేస్తే మన సమస్యలకు పరిష్కారం దొరికేది. ఎపెక్స్ కమిటీ సమావేశంలో 2015లో గానీ, 2019లో గానీ కృష్ణాలో మన వాటా కోసం కేసీఆర్ ఎప్పుడూ వాదించలేదు. అసలైన నీటి హక్కులను కూడా ఏపీకి ధారాదత్తం చేశారు. కృష్ణానదిలో ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల నికర జలాలుండేవి. ఈ జలాల పంపిణీలో విభజన సందర్భంగా వివాదాలు వస్తాయని నాటి ప్రధాని నదీ జలాల బోర్డులను ఏర్పాటుచేశారు. కొత్త ప్రాజెక్టులు నిర్మించాలంటే కూడా బోర్డు అనుమతి తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఏపీకి సంబంధించిన 811 టీఎంసీల్లో 2015లో కేంద్రం నిర్వహించిన సమావేశంలో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని హరీశ్‌రావు సంతకం చేశారు. కృష్ణానది పరీవాహక ప్రాంతం 68% తెలంగాణలో, 32% ఏపీలో ఉంది.

# నేను సౌమ్యుడిని కాదు

తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యమని, గోల్కొండ కోటపై కాషాయ జెండాను ఎగరేస్తామని ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన పార్టీ సభలో ఆయన తొలిసారిగా కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తనను సౌమ్యుడిగా భావించవద్దని, ప్రజా సమస్యలపై పోరాటంలో తాను ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన హెచ్చరించారు.

**అధికారమే లక్ష్యంగా పనిచేయాలి**

ఎంతోమంది కార్యకర్తలు, నేతల త్యాగాల పునాదులపైనే బీజేపీ నేడు ఈ స్థాయిలో నిలిచిందని రామచందర్‌రావు అన్నారు. “ప్రజాస్వామ్యబద్ధమైన, వికసిత తెలంగాణ నిర్మాణం బీజేపీతోనే సాధ్యం. అందుకే ప్రజలు మనవైపు ఆశగా చూస్తున్నారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలి” అని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా వంటి జాతీయ నాయకత్వం సహకారంతో తెలంగాణలో పార్టీని మరింత ముందుకు నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**నేను సౌమ్యుడిని కాదు.. పోరాటయోధుడిని**

కొందరు తనను సౌమ్యుడిగా అభివర్ణిస్తున్నారని, కానీ అది నిజం కాదని రామచందర్‌రావు అన్నారు. “నేను సౌమ్యుడిని కాదు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాడుతున్నాను. విద్యార్థుల హక్కుల కోసం పోరాడి 14 సార్లు జైలుకు వెళ్లాను. పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నాను. ప్రభుత్వంపై నా పోరాటం ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఉంటుంది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతాను” అని ఆయన స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “కాంగ్రెస్ పార్టీ ఒక ఫేక్ న్యూస్ యూనివర్సిటీని నడుపుతోంది. సోషల్ మీడియాలో బీజేపీ నేతలను లక్ష్యంగా చేసుకుని ట్రోల్ చేస్తున్నారు. వారి తప్పుడు ప్రచారాలను మనం సమర్థంగా తిప్పికొట్టాలి” అని ఆయన కార్యకర్తలకు సూచించారు.

**పార్టీలో అందరూ సమానమే**

ప్రపంచంలోనే 14 కోట్ల సభ్యత్వాలతో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా ఉందని రామచందర్‌రావు తెలిపారు.

తాను అధ్యక్షుడిగా కాకుండా ఒక సాధారణ కార్యకర్తగానే పనిచేస్తానని చెప్పారు. “మన పార్టీలో కొత్త, పాత అనే తేడాలు లేవు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీజేపీ కుటుంబ సభ్యులే. పార్టీలోకి కొత్త రక్తం రావాలి. యువత, మహిళలు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరి పార్టీని బలోపేతం చేయాలి” అని ఆయన కోరారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఒక చేత్తో భాజపా జెండా.. మరో చేత్తో కూటమి ఎజెండా

- మొదటి పేజి తరువాయి

వేడుక విజయవాడలో మంగళవారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడిగా మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల పరిశీలకుడు పీసీ మోహన్ ప్రకటించారు. జాతీయ మండలి సభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు వెల్లడించారు. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి పాకా వెంకట సత్యనారాయణ ధ్రువీకరణ పత్రాన్ని మాధవ్‌కు అందించారు. అనంతరం దగ్గుబాటి పురందేశ్వరి నుంచి మాధవ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడి హోదాలో మాధవ్ మాట్లాడారు. “ఒక చేత్తో భాజపా జెండా.. మరో చేత్తో కూటమి ఎజెండాను రాష్ట్రంలో పారదర్శకంగా తీసుకెళ్లాలి. గత ప్రభుత్వ ఐదేళ్ల నిరంకుశ పరిపాలనకు ప్రజలు చరమ గీతం పాడి.. 11 సీట్లకే పరిమితం చేశారు. కూటమిపై ప్రజలు ఉంచిన విశ్వాసం నిలబెట్టుకునేలా కలిసికట్టుగా కృషిచేయాలి. అధ్యక్ష పదవి అంటే గొప్ప స్థానం కాదు. అదొక బాధ్యత. పార్టీ కోసం ఎంతోమంది పనిచేస్తున్నా నా మీద నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళదాం. నరేంద్ర మోదీ రాష్ట్రానికి చేస్తున్న సాయం ప్రజలకు వివరిద్దాం. మన అందరికీ రాష్ట్రమంటే అభిమానంతోపాటు జాతీయ స్ఫూర్తి ఉండాలి. మన ప్రాంతంలోని సౌకర్యాలు, సంపద, సంస్కృతికి పునరుజ్జీవం పోయాలి. గుజరాత్‌ను మించి సంపద సృష్టించగలిగే ప్రాంతం ఆంధ్ర.. అమరావతిని స్థిర రాజధానిగా చేసుకోవాలి. రాష్ట్ర నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలి. తెలుగు భాషకు మించిన భాష ప్రపంచంలో లేదు. ప్రభుత్వాలు మన భాషను ప్రోత్సహించడంలో వెనకబడుతున్నాయి. గత ప్రభుత్వం తెలుగును విస్మరించింది. తెలుగు భాష ఉన్నతి కోసం భాజపా శ్రమిస్తుంది” అని మాధవ్ అన్నారు. రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ కోసం రాష్ట్రమంతా తిరిగే అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి మాధురిని పలువురు నేతలు తమ ప్రసంగాల్లో కోరారు. దీంతో నవ్వులు విరిశాయి. మాధవ్ సతీమణి, పిల్లలను వేదికపైకి రమ్మని నేతలు కోరగా ఆమె సున్నితంగా తిరస్కరించారు. వేదిక కింద నుంచే పిల్లలతో కలిసి కార్యకర్తలకు అభివాదం చేశారు. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ సీఎం రమేష్, భాజపా నాయకులు సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహారావు, విష్ణుకుమార్‌రాజు, ఆదినారాయణరెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పార్థసారథి, జకియా ఖానం, అంబికా కృష్ణ, లంకా దినకర్, సన్నారెడ్డి దయాకర్, యామినీశర్మ పాల్గొన్నారు.

**ప్రతిఘటించిన వారికీ ధన్యవాదాలు: పురందేశ్వరి**

భాజపా తనకు సముచిత గౌరవం ఇచ్చిందని, రాష్ట్ర అధ్యక్ష పదవితోపాటు రాజమహేంద్రవరం ఎంపీ హోదా కల్పించిందని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. “పెద్దలు నేర్పిన విలువలు.. వారు చూపిన నాయకత్వంతో పట్టుదలతో రెండేళ్లు పార్టీ కోసం పనిచేశా. నన్ను ప్రోత్సహించిన వారికి, ప్రతిఘటించిన వారికీ ధన్యవాదాలు” అని వ్యాఖ్యానించారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నూతన అధ్యక్షుడు పనిచేయాలని సూచించారు.

## మంగళగిరి ఎయిమ్స్ లో ర్యాగింగ్ కలకలం .. 15 మంది సీనియర్‌లపై వేటు

గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్‌లో సీనియర్ విద్యార్థులు ఓ విద్యార్థిని ర్యాగింగ్ చేయటం తీవ్ర కలకలం రేపింది. తిరుపతికి చెందిన ఓ జూనియర్ విద్యార్థిని 15 మంది సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అయితే, ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితుడి ఫిర్యాదుతో ర్యాగింగ్‌కు పాల్పడిన 15 మంది సీనియర్లపై యాజమాన్యం చర్యలు తీసుకుంది. గత నెల 22న హాస్టల్‌లోని స్నేహితులతో తిరుపతికి చెందిన విద్యార్థి మాట్లాడుతుండగా, గదిలో ఉన్న మిగిలిన విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి తన మనసు గాయపరిచేలా వ్యవహరించారని అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఆ ఫిర్యాదును పరిశీలించిన అధికారులు విచారణ జరిపి మరుసటి రోజే 15 మంది సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేశారు. అయితే, ర్యాగింగ్‌కు సంబంధించి బాధిత విద్యార్థి ఫిర్యాదును, సీనియర్లను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే బహిర్గతం చేయకపోవడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ర్యాగింగ్‌కు సంబంధించిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.

## పార్టీకి కార్యకర్తలే నిజమైన బలమని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

- మొదటి పేజి తరువాయి

రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.మంగళవారం హైదరాబాద్ శివార్లలోని మన్నెగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. తెలంగాణలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకున్నాయని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఏమీ చేయడం లేదని కొందరు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే సాధ్యమవుతున్నాయని తెలిపారు. ఈ నిజాన్ని విమర్శకులు గుర్తించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ప్రత్యామ్నాయం తామేనని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి మద్దతు ఇస్తున్నారు

నిధుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ శాఖకు పూర్తి మద్దతు ఇస్తున్నారని, కాబట్టి నిధుల గురించి ఆలోచించకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో రహదారులు, భవనాల (ఆర్అండ్‌బీ) శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. “ప్రమోషన్లు, పోస్టింగుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అన్నీ పూర్తి చేశాం. ఇప్పుడు మీరంతా ఫలితాలు చూపించాల్సిన సమయం వచ్చింది” అని అధికారులకు స్పష్టం చేశారు.

శాఖ పరిధిలోని అన్ని రకాల ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, ఏమాత్రం జాప్యం తగదని ఆయన తేల్చిచెప్పారు. చీఫ్ ఇంజినీర్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనుల నాణ్యతను స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఇకపై జరిగే ప్రతి సమీక్ష సమావేశానికి పనుల్లో ఎంత పురోగతి సాధించారో స్పష్టమైన నివేదికతో హాజరుకావాలని ఆదేశించారు.

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం, ఇతర ప్రాజెక్టులకు నిధుల కొరత లేదని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆసుపత్రులు, నాణ్యమైన రహదారులను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని అన్నారు. రెండు రోజుల్లో హ్యామ్ (హెచ్ఏఎం) రోడ్ల ప్యాకేజీలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్ స్పాట్‌లను, వర్టికల్ కర్వ్‌లను ముందుగానే గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజినీర్లకు సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

## పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు నమోదు

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడులో క్రిమినల్ కేసు నమోదైంది. మధురైలో ఇటీవల జరిగిన ఓ ఆధ్యాత్మిక సభలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ కేసును నమోదు చేశారు. పవన్‌తో పాటు

తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె. అన్నామలై, హిందూ మున్నాని నాయకులపై కూడా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

**ఏం జరిగిందంటే?**

జూన్ 22న మధురైలో ‘మురుగన్ భక్తుల మహాసభ’ పేరుతో హిందూ మున్నాని భారీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సభకు పవన్ కల్యాణ్, అన్నామలై ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అయితే, ఈ సభలో చేసిన ప్రసంగాలు, ఆమోదించిన తీర్మానాలు మతాల మధ్య విద్వేషాలు పెంచేలా ఉన్నాయని, ఇది మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధమని ఆరోపిస్తూ మధురైకి చెందిన న్యాయవాది, పీపుల్స్ ఫెడరేషన్ ఫర్ కమ్యూనల్ హార్మనీ కోఆర్డినేటర్ ఎస్. వంజినాథన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**నమోదైన సెక్షన్లు ఇవే**

వంజినాథన్ ఫిర్యాదు ఆధారంగా మధురైలోని అన్నానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (%దీచీూ%)లోని సెక్షన్లు 196(1)(ఎ), 299, 302, 353(1)(బి)(2) కింద అభియోగాలు మోపారు. ఈ ఎఫ్ఐఆర్‌లో పవన్, కె. అన్నామలైతో పాటు హిందూ మున్నాని అధ్యక్షుడు కదేశ్వర సుబ్రమణ్యం, రాష్ట్ర కార్యదర్శి ఎస్. ముత్తుకుమార్, ఇతర ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘ్ పరివార్ నిర్వాహకులను నిందితులుగా చేర్చారు.

**వివాదానికి కారణమైన ప్రసంగాలు, తీర్మానాలు**

ఆధ్యాత్మిక సభ పేరుతో అనుమతి పొంది, రాజకీయ, మతపరమైన ప్రసంగాలు చేయరాదన్న హైకోర్టు షరతును నిర్వాహకులు ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హిందువులు ఏకతాటిపై నిలిచి ఓటు వేయాలని, డీఎంకే ప్రభుత్వం ఆలయాలను ఆదాయ వనరుగా చూడటం మానుకోవాలని సభలో తీర్మానాలు చేయడం వివాదాస్పదంగా మారింది.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తులను ఆదుకోవాలి.

● కొండపర్తి బాలాచారి.



సికే న్యూ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జులై 1. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తులను ఆదుకుంటామని చెప్తూనే కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 3 తారీఖున మలబార్ గోల్డ్ పరిశ్రమ ప్రారంభించడానికి ప్రభుత్వం మద్దతు తెలుపుతూ కార్పోరేట్ వ్యవస్థకు అనుకూలంగా ఉండి కులవృత్తులని ఎలా కాపాడతారని ప్రశ్నించారు స్వర్ణకారులకు పని లేకుండా పస్తులు ఉంటూ వీధిపాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం స్వర్ణకారులకు ఇంతవరకు ఫెడరేషన్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు ప్రభుత్వం ఇప్పటికైనా కార్పొరేట్ వ్యవస్థను రూపుమాపి కులవృత్తులను కాపాడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు

## జులై 9, 10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), జూలై 01, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచ లో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు.

కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించు కోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## అప్పులు తీర్చలేక యువ రైతు, ఆత్మహత్య



జులై 01 ( సీ కే న్యూస్) చేగుంట:చేగుంట మండలం మకరాజ్ పేట గ్రామానికి చెందిన ఎర్రగోళ్ల ఎల్లం, వయసు 36 సంవత్సరాలు, తండ్రి పోచయ్య కులము గొల్ల, వృత్తి వ్యవసాయము, తన ఇంటి నిర్మాణానికి సుమారు 8 లక్షల రూపాయలు అప్పులు చేసి అప్పులను ఎలా తీర్చాలో తెలియక తరచూ బాధపడుతూ ఉండేవాడని ఆదివారం నాడు ఉదయం 7:00 సమయంలో తన పొలం వద్దకు వెళ్లి ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఉదయం 8,00 గంటలకు ఇంటికి వచ్చి తెలపగా వెంటనే వారి బంధువులు నార్సింగ్ లోని ప్రైవేట్ చారి ఆసుపత్రికి తీసుకు వెల్లగా ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్య నిమిత్తం సుచిత్రా లోని రష్ ఆసుపత్రి లో అడ్మిట్ చేసినారు అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11:50 నిమిషాల సమయంలో మరణించినాడు ఇట్టి విషయములో మృతుని భార్య ఎర్రగోళ్ల రేణుక ,వయసు 28 సంవత్సరములు, వృత్తి వ్యవసాయం గ్రామం మకరాజుపేట, వారి ఫిర్యాదు మేరకు, బిక్ష్య నాయక్ 2 సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేగుంట పిఎస్, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని.





● ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి.
● ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి. -ఎస్ఐ రామకృష్ణ.
● మాదక ద్రవ్యాల నివారణకు యువత కృషి చేయాలని. -ఎస్ఐ స్వప్న.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జులై 01, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ,షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ మరియు శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల కు మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, పట్టణ ఎస్ఐలు రామకృష్ణ ,స్వప్నలు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువతను, ప్రజల జీవితాలను నాశనం చేస్తాయని, వాటిని దరిచేరనీయవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు .మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి బాధ్యత చేపట్టాలని వారు సూచించారు. అలాగే సమాజం పట్ల ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా నడవాలని కోరారు. మాదకద్రవ్యాల మత్తులో యువత పడరాదని, అక్రమ రవాణా అరికట్టడానికి ప్రతీ ఒక్కరు బాధ్యత చేపట్టాలని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకం తెలిసిన యెడల పోలీస్ శాఖకు సంవత్సరం ఇవ్వాలని కోరారు. డ్రైవర్స్ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల.మురళి, షాజ్ బ్లడ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మహ్మద్ సింద, శ్రీ సీతారామ ఆటో అసోసియేషన్ అధ్యక్షులు రాయల.శ్రీను , రామ్మూర్తి, రాంబాబు ఆటో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఏజెన్సీలో వైద్య సేవలు అభినందనీయం.....

● డాక్టర్ మీడియం బాబురావు....
● వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది......
● సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.
● వైద్య వృత్తిని అత్యంత పవిత్రమైనది....
● డాక్టర్ ఆది మోహన్ రావు ఐఎంఏ అధ్యక్షులు.
● బండారు చంద్రరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యులకు ఆత్మీయ సత్కారం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 01,భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజల కు కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యులేనని డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బండారు చంద్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గుప్తా కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం వైద్యులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ కనీస రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో కూడా ఏజెన్సీ ప్రాంతానికి సుదీర్ఘ దూరాల నుండి వచ్చి మరి వైద్యాన్ని మొదటి తరం వైద్యులు అందించారని గుర్తు చేశారు. బండారు చంద్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో నిర్వహించిన ఐసోలేషన్ సెంటర్ కి ఈ ప్రాంత వైద్యులు నిస్వార్ధంగా ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 250 మందిని రక్షించారని గుర్తు చేశారు.

**వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది.....**
**మచ్చ వెంకటేశ్వర్లు**

అన్ని అన్ని వృత్తులోకెల్లా వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని రోగి వైద్యులను ప్రత్యక్ష దైవంగా చూస్తారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీయమని అదే సందర్భంలో వైద్య వృత్తిని మానవీయ కోణంలో చూడాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ మెరుగైన వైద్యం అందాలని సిపిఐ ఎం ప్రజాప్రతినిధులు అనేక రూపాలలో కృషి చేశారని కుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాబురావు హయాంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా ఈ ప్రాంత వైద్యులను సత్కరించడం గర్వకరం అని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.

**వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది.....**
**డాక్టర్ ఆదిమోహన్రావు ఐఎంఏ అధ్యక్షులు**

వైద్య వృత్తిని లాభపక్షతో కాకుండా పవిత్రమైన వృత్తిగా భావించి స్వీకరించామని వైద్యులుగా ఈ ప్రాంతంలో ఆదివాసి ప్రజలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ ఆది మోహన్ రావు అన్నారు. ఇక్కడ పనిచేసె వైద్యులకు రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు ప్రతి ఒక్కరు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సహకారంతోనే స్వేచ్ఛ వాతావరణం లో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించగలుగుతున్నామని భద్రాచలం వైద్యుల బృందం తరఫున ఈ ప్రాంత రాజకీయ పార్టీల కు స్వచ్ఛంద సంస్థలకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మోహన్ రావు స్పష్టం చేశారు. 24 గంటలు తీరికలేకుండా గడుపుతున్న వైద్యులకు వైద్యుల దినోత్సవ సందర్భంగా గుర్తించి మా సేవలను అభినందిస్తున్న బండారు చంద్రావు ట్రస్ట్ కి ఐఎంఏ తరఫున అభినందనలు తెలుపుతున్నామని మోహన్ రావు అన్నారు. అనంతరం మారుతీ పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కుంజా బొజ్జి నుండి మీడియం బాబురావు వరకు ఈ ప్రాంతంలో వైద్య రంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు సిపిఐఎం తరపున సహకరించాలని కోరారు. అనంతరం వైద్యులకు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమోటోతో సత్కరించారు ఈ కార్యక్రమానికి బండారు చంద్రావు ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన వహించగా జిల్లా ట్రస్టుల కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి రైతు సంఘం నాయకులు ఎలమంచి వంశీకృష్ణ ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి జివిఎస్ శంకర్రావు ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ డాక్టర్ పి సోమయ్య డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ నారాయణ డాక్టర్ కాపుల రవికుమార్ డాక్టర్ రమేష్ చంద్ర డాక్టర్ స్పందన డాక్టర్ నీరజారెడ్డి డాక్టర్ సబితా రెడ్డి డాక్టర్ గీతా పావని డాక్టర్ పవన్ రెడ్డి డాక్టర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ వాసవి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి డాక్టర్ సురేష్ కుమార్ డాక్టర్ అజిత్ రెడ్డి డాక్టర్ సత్యం డాక్టర్ సంతోష్ డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం తోనే లంబాడీల సమస్యలు సమస్తం పరిష్కారం



సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : రాజ్యాధికారంతోనే లంబాడీల సమస్యలు సమస్తము పరిష్కారం చెందుతాయని , ఆ దిశగా లంబాడీలు ముందుకు సంఘటితంగా కదలాలని లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి లు పిలుపునిచ్చారు . ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భవించి 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జరిగిన సంఘం ఆవిర్భావ సభలో ప్రసంగించారు . భావ సారూప్య పార్టీలు , సంఘాలతో ఐక్య కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు . తొలుత రోడ్లు భవనాల అతిథిగృహం సమీపంలో గల పూలే చౌక్ లో పూలే దంపతుల విగ్రహాల తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , సేవాలాల్ మహారాజ్ , టాను నాయక్ , మారోజు వీరన్న చిత్రపటాలకు ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారుడు భూక్య రాంబాబు నాయక్ , వీర నారీమణుల శయ సాధన సమితి అడ్వైజర్ బానోతు తారాదేవి లు సంఘం జెండాను ఆవిష్కరించగా భద్రాద్రి కొత్తగూడెం ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్ , ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్ కేక్ కట్ చేశారు . అనంతరం ర్యాలీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పాత బస్టాండ్ మీదుగా తిరిగి గెస్ట్ హౌస్ కు చేరుకుంది . ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గూగులోతు రవీందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడారు . బహుజన ఉద్యమ నిర్మాత మారోజు వీరన్న సూచనల మేరకు 1997 జూలై 1న ఆవిర్భవించిన లంబాడి హక్కుల పోరాట సమితి – నంగారా బేరి తన 28 ఏళ్ల ప్రస్థానంలో తండాలను గ్రామ పంచాయితీలుగా డిమాండ్ ను సాధించుకుందని తెలిపారు . ఇదే విధమైన స్ఫూర్తితో మరి కొన్ని హక్కుల సాధనకు మాత్రమే పరిమితం కాకుండా సమస్త డిమాండ్ల పరిష్కారం కోసం ఎస్సీ , బీసీ , ముస్లిం మైనార్టీలతో కలసి రాజ్యాధికార దిశగా ప్రణాళికబద్ధంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు . రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య , లీగల్ సేల్ ధరావత్ వీరన్న , బహుజన జేఏసీ నాయకులు నాగేశ్వరరావు , సంజీవరావు , రవి , కార్మిక నాయకులు సంజీవరావు , అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అఖిల్ లు మాట్లాడుతూ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని , లంబాడీలు భవిష్యత్తు ఉద్యమాలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని లేనిపక్షంలో అణగారిన వర్గాల అస్తిత్వాలు ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో వీర నారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భూక్య జ్యోతి బాయి , బానోతు త్రివేణి , సరోజని , ప్రమీల , లతా , ఝాన్సీ , రేణుక , లలిత , స్పందన , కవిత , శ్రీదేవి , సుభద్ర , నాగేంద్ర నాయక్ , దుర్గ భవాని , లక్ష్మి , విజయ , ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు నాగేంద్ర నాయక్ , కృష్ణా నాయక్ , మురళి నాయక్ , రాము నాయక్ , రవి నాయక్ , కిషన్ నాయక్ , రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



శిష్యుల ఎదుగుదలే గురుదక్షిణ. రత్నమాల మేడం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 1 :చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఆనాటి శ్రీ వెంకటేశ్వర బాల నికేతన్ ఎస్ వి బి ఎన్ స్కూల్ 9 ఇంక్లైన్ 1992బి 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ స్కూల్ 1977 లో బాలకృష్ణ సార్ స్థాపించారు. స్కూల్లో టీచర్ గా రత్నమాల మేడం స్కూలు ఉన్నంతకాలం అక్కడే టీచర్గా కొనసాగినారు అనంతరం రత్నమల మేడం గౌతమ్ పూర్ వెనక కొన్ని సంవత్సరాలు సొంతగా స్కూల్ నిర్వహించి ఎందరో విద్యార్థులను చక్కటి భవిష్యత్తును అందజేసినారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి గురువులు పాల్గొన్నారు. 33 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అందరూ ఒకే చోట కలుసుకొని మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు రావడం ఒకరినొకరు పలకరించుకోవడం ఆనాటి జ్ఞాపకాలని అందరు కలిసి పంచుకోవడంతో ఆ రోజంతా ఆనందంగా పాత జ్ఞాపకాలతో గడపడం జరిగింది .గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు అనంతరం గుమగుమల రుచులతో తయారు చేసిన వెజిటేరియన్ నాన్ వెజిటేరియన్ భోజనాలు పూర్వ విద్యార్థులు ఒకరు జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా భోజనాన్ని ఆరగించారు అనంతరం ఫోటోషూట్ నిర్వహించుకొని సెల్ఫీలతో కుటుంబాల సభ్యులతో సంతోషంగా గడిపిన 9 ఇంక్లైన్ ఎస్ వి బి ఎన్ స్కూల్ పూర్వ విద్యార్థులు.

# ఆపరేషన్ ముస్కాన్- XI పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



- బాల కార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి.
- బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాధ్యతగా వ్యవహారించాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 01,**బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడుత కార్యక్రమం జూలై 1 నుండి 31వ తారీఖు వరకు జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆపరేషన్ ముస్కాన్-%శ×% అధికారులు మరియు సిబ్బందితో కలిసి ఎస్పీ కార్యాలయం లో పోస్టర్ ను ఆవిష్కరించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడాని కి ప్రతీ సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమిచడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాలు ఈ నెల రోజులపాటు ఆపరేషన్ ముస్కాన్- %శ×%లో భాగంగా బాలకార్మికులను గుర్తించడానికి దాడులు నిర్వహిస్తారని తెలియజేసారు. గత జనవరిలో జరిగిన ఆపరేషన్ స్మైల్ లో 40 మంది పిల్లలను గుర్తించి రాష్ట్రంలోనే జిల్లా ఐదో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 లేదా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ ఆపరేషన్ ముస్కాన్ -%శ×% నకు జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యం లో ఆపరేషన్ ముస్కాన్-%శ×% బృందాలలో నియమింప బడిన పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో స్థానిక ప్రేమ ఫంక్షన్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పలు హాట్ స్పాట్స్ ను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఉంచాలని ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ ముస్కాన్ అధికారులకు సూచించారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా రెస్క్యూ చేసిన పిల్లల యొక్క ప్రస్తుతం పరిస్థితి గురించి తెలుసుకోవాలని అన్నారు. బడికి వెళ్లకుండా చదువు మానేసి పనులు చేస్తున్న పిల్లలను గుర్తించి వారిని మరలా స్కూల్లో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. కిరాణషాపుల లో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు మరియు ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదా వారిని సంరక్షణా గృహాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయిస్తున్నట్లు దృష్టికి వస్తే వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి స్వర్ణలత లెనీనా,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిపీఓ హరి కుమారి,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు,చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్ మరియు ఎస్సైలు రమాదేవి,విజయ కుమారి, ఏసోబు,సూర్యం మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- లక్ష్మీదేవిపల్లి మండలంలో పలుచోట్ల ఆత్మీయ సమావేశాలకు హాజరు
- వర్షంలోనూ కొనసాగిన ముమ్మర పర్యటన



**సి కె న్యూస్ ప్రతినిధి,కొత్తగూడెం:** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుని.. సత్తా చాటుదామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని బంగారు చెలక, మైలారం, గట్టుమల్ల, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగ రామవరం, హేమచంద్రాపురం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాలకు హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురుస్తున్నా.. పలుచోట్ల తడుస్తూ కూడా సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్దబాబు లతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి మరోసారి గట్టిగా బుద్ధి చెబుదామని కోరారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాలన్నారు. రూ.22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇళ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు వివరించారు.

ఈ కార్యక్రమాల్లో.. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మదర్ డైరీ నూతన చైర్మన్గా ఎన్నికైన కొండేం కృష్ణమూర్తి గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 1.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన కొండేం కృష్ణమూర్తి మదర్ డైరీ నూతన చైర్మన్గా ఎన్నికైనారు డైరెక్టర్లుగా నోముల మల్లేష్ యాదవ్ జువ్వగాని చంద్రయ్య సిరికొండ గోపాల్, సిరికొండ శంకరయ్య సుక్క యాదయ్య నోముల మల్లేష్ యాదయ్య నోముల మల్లేష్ కదిరేని యాదయ్య నోముల రాజమల్లు దేశబోయిన రాములు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి అభివృద్ధికి సహకరిస్తానని మాట ఇచ్చినారు ఈ సందర్భంలో పాల్గొన్నవారు పాశం సత్తిరెడ్డి జక్కజంగారెడ్డి జంగం శంకరయ్య సిరికొండ జహంగీర్ కందుల మహేష్ గాడి పెల్లి యాదయ్య ఎండి సలీం నడికుడి బిక్షపతి బద్దం లింగయ్య కందుల యాదయ్య కదిరిని స్వామి సుంకరి నరసింహ సుక్క వెంకటయ్య.

## డాక్టర్స్ డే ఘనంగా చేగుంట లో



**జూలై 01 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో ని శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మరియు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తొడుపునూరి రాజు, చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ, కోశాధికారి సత్యనారాయణ మరియు కెమిస్ట్ సోదరులు అందరూ కలిసి డాక్టర్స్ డే సందర్భంగా చేగుంటలోని డాక్టర్స్ అయినటువంటి భాస్కర్ రెడ్డి , జ్ఞానేశ్వర్, శ్రావణ్ కుమార్, మౌనిక, రమేష్, సుప్రీత, ఆఫ్రిన్ మొదలగు డాక్టర్ల ను ఆహ్వానించి వారికి శాలువతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొడుపునూరి రాజు మాట్లాడుతూ మన జీవితంలో డాక్టర్లకి ప్రత్యేక స్థానం ఉన్నది అని మనకు అమ్మ జన్మనిస్తే డాక్టర్లు మనకి పునర్జన్మ నిస్తారు అని వారిని కొనియాడారు. అలాగే భారతదేశంలో జూలై 1న వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు, దీనిని సమాజానికి వైద్యులు చేసిన కృషిని గౌరవించడానికి మరియు అభినందించడానికి జరుపుకుంటారు. ఇది ఆరోగ్య సంరక్షణ పట్ల వారి అంకితభావం, కృషి మరియు నిబద్ధతను గుర్తించే రోజు. ముఖ్యంగా కోవిడ్-19 మహమ్మారి వంటి సవాలుతో కూడిన సమయాల్లో వైద్యుల అవిశ్రాంత ప్రయత్నాలను గుర్తించడం చుట్టూ ఈ ఇతివృత్తం తరచుగా తిరుగుతుంది. ఇది డాక్టర్-రోగి సంబంధాలను మరియు ఆరోగ్య సంరక్షణ అవగాహనను ప్రోత్సహించడానికి కూడా ఒక అవకాశం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఏరియా మెడికల్ అసోసియేషన్ కెమిస్ట్ సోదరులు అందరూ పాల్గొన్నారు.

## ఇంత దౌర్జన్యమా...

- నీకేం సంబంధం అని కూలగొట్టిస్తావు.
- పేద ప్రజల జీవితాలతో ఆటలా...
- తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి.
- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 01,**గత ఇరవై సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం నిర్వహించుకుంటున్న వారిపై దౌర్జన్యం చేసి ఆ షాపులను కూల్చి వేస్తున్న భద్రాచలం పట్టణానికి చెందిన కురిచేటి రామచంద్రమూర్తి అతని కుటుంబ సభ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణాన్ని గోదావరి వరదల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం కరకట్ట నిర్మించిందని, కరకట్ట నిర్మాణం సమయంలో ప్రభుత్వం భూమిని సేకరించి మిగిలిన భూమిని ఇరిగేషన్ శాఖకు అప్పుజెప్పడం జరిగిందన్నారు. అప్పటినుండి ఆ స్థలంలో కొంతమంది నిరుపేద వ్యక్తులు కొబ్బరికాయల వ్యాపారం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఆ షాపుల వెనకాల కొంత స్థలం కలిగిన కురిచేటి రామచంద్రమూర్తి తను నిర్మించే భవనానికి ఈ షాపులు అడ్డు ఉన్నాయని కారణంతో పేద ప్రజలు నిర్వహించుకుంటున్న కొబ్బరి షాపులను అత్యంత దుర్మార్గంగా వర్షం వచ్చే సమయంలో కూల్చివేయడం, ఇష్టం వచ్చినట్లు మాట్లాడి మీ చేతనైంది చేసుకోండని మూర?ంగా ప్రవర్తించడం హేయమైన చర్యని ఆయన అన్నారు. అసలు తనది కాని స్థలంపై తన దౌర్జన్యం ఏమిటని, ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కొంత స్థలంలో వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఉంటే ఇతనికి వచ్చిన నష్టమేమని ఆయన ప్రశ్నించారు. ఇరిగేషన్ శాఖ షాపులను తీసివేయమంటే ఒక అర్థం ఉందని, కానీ ఇతను దౌర్జన్యం చేయడం షాపును కూల్చివేయడం మూర?ం అన్నారు. వయసులో పెద్దవారు అనే ఆలోచన విచక్షణ లేకుండా షాపులను కూల్చడం సరికాదని, జోరు వర్షంలో తడుచుకుంటూ వృద్ధులు విలపించడం బాధాకరమన్నారు. ఇన్ని సంవత్సరాలు షాపులు నిర్వహించుకుంటున్న వారికి ఒకవేళ అక్కడ షాపులు తీసివేస్తే ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని ఆయన కోరారు. కొబ్బరి కాయల షాపులను ధ్వంసం చేసిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారించి కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు

**సి కె న్యూస్ ప్రతినిధి:** ఈనెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ -సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు లు మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదిన జరిగే దేశ వ్యాప్త సమ్మెలో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పంటల బీమా పథకం, మద్దతు ధర గ్యారెంటీ చట్టం, రైతులకు ఎరువులు, విత్తనాలు, సీతారామ ప్రాజెక్టు, నాగపూర్ అమరావతి భూ బాధితులకు న్యాయమైన - పరిహారం అందించేలా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. రైతులను చైతన్యం చేసి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఆఫీస్ బేరర్స్ మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, రవీంద్రబాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, పుచ్చకాయల శ్రీనివాస్, దొబ్బల వెంగళరావు, భాస్కర్, సుదర్శనెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకి గురి అయ్యే ప్రజల కోసం ముందస్తు చర్యలు చేపట్టాలి....

ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 01,** ఎటపాక మండల తాసిల్దారుని జడ్పిటిసి ఉబ్బ సుష్మిత ఎంపీపీ కాక కామేశ్వరి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామి రెడ్డి కలిసి రాబోయే వరదల సమస్య లపై బఫర్ స్టాక్ మరియు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాల ని అలాగే ముంపు గురి అయ్యే గ్రామాలను గుర్తించి చుట్టూ నీళ్లు వచ్చిన గ్రామాల వరద బాధితుల ప్రజలకు కూడా సహాయం చేయాలని మరియు పశువుల దానా ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు దామర్ల రేవతి కాకా వెంకట్ శీలం నాగేశ్వరరావు తోట శివకుమార్ ఆకుల దయాకర్ కోడూరు నవీన్ కుమార్ చల్లమని కొరకాసుల సూర్యప్రకాశరావు మర్మం రాంబాబు మాటూరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దగ్గు లక్ష్మీదేవి మృతి బాధాకరం

బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**సి కె న్యూస్ ప్రతినిధి:** డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన దగ్గు లక్ష్మీదేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం కామేపల్లి గ్రామంలో లక్ష్మీదేవి దశదిన కర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట పి ఏ సి యస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,బిఆర్ఎస్ నాయకులు మాధవరం జనార్దన్ రావు,గొడుగు వెంకటయ్య, కొండల్ రావు,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, వడత్య బాలు,తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం



**సి కె న్యూస్ ప్రతినిధి:**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం,మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దదే వెంకట్ పటేల్, బాలరాజు పటేల్,సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.తెలంగాణలో మున్నూరుకాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,అన్నదాతలుగా,గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్,మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరుకాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

# పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- సిపిఐ టూటౌన్ మహాసభలో భాగం



సి కె న్యూస్ ప్రతినిధి: పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించి పేదల పక్షపాతిగా సిపిఐ నిలిచిందని ఆయన తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని బైపాస్రోడ్డులో గల గిరిప్రసాద్ భవన్ లో సిపిఐ టూటౌన్ మహాసభ ఎస్ కె సైదా, బోడా వీరన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. ఖమ్మం నగరంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐదే అన్నారు. నగర జనాభా పెరుగుతున్న క్రమంలో దానికి అనుగుణంగా వసతుల కల్పన జరగాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కోరారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారాలు మోపుతూ సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజలకు అవసరమైన వసతుల కల్పనలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక, కర్షక, పేద, సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగించాలన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభలో డిసెంబర్లో జరుగుతుందని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఎజెండాగా పోరాటాలు సాగించాలన్నారు. ఈనెల ఆరున జరిగే ఖమ్మం నగర మహాసభను జయప్రదం చేయాలని అదేవిధంగా మధిరలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రజా సమస్యలే ఎజెండాగా కార్యాచరణ రూపొందించి వాటి పరిష్కారానికి పోరాటాలు సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, పోటు కళావతి, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, అజ్మీర రామ్మూర్తి, తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్నూరుకాపు నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి: అపెక్స్ కౌన్సిల్ డిమాండ్



సి కె న్యూస్ ప్రతినిధి:మున్నూరుకాపు నాయకుడిని వెంటనే మంత్రివర్గంలోకి తీసుకోవాలని, బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు పర్చాలని మున్నూరుకాపుల అత్యున్నత నిర్ణాయక మండలి అయిన అపెక్స్ కౌన్సిల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేసింది.సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అధ్యక్షతన సోమవారం రాత్రి జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు వీ.ప్రకాష్,సీ.విఠల్, రౌతు కనకయ్య,బొంతు రాంమోహన్,మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితర ప్రముఖులు హాజరై పలు అంశాలపై సమాలోచనలు జరిపారు.రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపు నాయకుడు లేకపోవడం విచారకరమని,గతంలో ఏనాడు కూడా ఇటువంటి పరిస్థితి దాపురించలేదని సమావేశం ఆవేదన వ్యక్తం చేసింది.తమ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిని వెంటనే మంత్రిమండలిలోకి తీసుకుని ప్రాధాన్యత కలిగిన శాఖను కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందిగా కాంగ్రెస్ అధిష్టానాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మున్నూరుకాపు ప్రముఖులు డిమాండ్ చేశారు.తమ సామాజిక వర్గానికి చెందిన అధికారులకు ఏ మాత్రం ప్రాధాన్యత లేని శాఖలిచ్చి ప్రభుత్వ పాలనకు దూరం పెట్టడమే కాక ఏసీబీ దాడులతో భయభ్రాంతులకు గురి చేయడాన్ని సమావేశం తప్పుబట్టింది.రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులను మరింత ఐక్యం చేస్తూ,చైతన్యపరుస్తూ సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని సమావేశంలో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు.ఇందులో భాగంగా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించాలని, హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ సభను జరపాలని,ఇతర బీసీ కులాల వారితో స్నేహం పెంచుకుంటూ రాజ్యాధికారం వైపు ముందుకు సాగాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడు సర్థార్ పుటం పురుషోత్తమ రావు, ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కోశాధికారి కంచె సత్యనారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు బుక్కా వేణుగోపాల్, డాక్టర్ జే.ఎన్.వెంకట్,చల్లా హరిశంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మక్క, నాయకులు ఉప్పు రవీందర్,వాసాల వెంకటేశ్వర్లను శాలువాలతో సత్కరించారు.సంఘం ఎన్నికలను పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల ప్రధానాధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, అధికారులు మంగబాబు,ఎర్రా నాగేంద్రబాబు,న్యాయ సలహాదార్లు లవంగాల అనిల్,ఊసా రఘులను సమావేశానికి హాజరైన వారంతా అభినందించారు.ర

# పురుగుల మందు తాగి మైనర్ బాలిక మృత్తి

జులై 01 (సీ కే న్యూస్) చేగుంట :మాసాయిపేట గ్రామానికి చెందిన దొంతి అక్షయ వయస్సు 15 సంవత్సరాలు, తండ్రి నర్సింలు బాలిక, విద్యార్థి, తరచుగా తమ తల్లిదండ్రులు సంసార విషయంలో గొడవ పడుతున్నారని మనస్థాపము చెంది తేదీ 12. 6. 2025 నాడు రాత్రి ఇంట్లో ఉన్న ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగగా, తల్లిదండ్రులు నిమ్స్ ఆసుపత్రికి తరలించారు, బాలిక చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 11:50 గంటల సమయంలో మృతి చెందిందని వైద్యులు తెలిపారు, మృతురాలు తండ్రి అయిన దొంతి నరసింహులు తండ్రి సత్తయ్య , వయసు 43 సంవత్సరాలు, వృత్తి ,ఆటో డ్రైవర్, నివాసము మాసాయిపేట గ్రామం, వారి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు



# నికార్సైన పార్టీ కార్యకర్త అబ్బాస్..

- అధికారమున్నా లేకున్నా పార్టీని పట్టుకుని ఉన్నాడు
- పార్టీ అబ్బాస్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుంది
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్

సి కె న్యూస్ ప్రతినిధి: నికార్సైన పార్టీ కార్యకర్తగా పనిచేసి ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా ఎన్ని కష్టాలు వచ్చినా గులాబీ జెండాను వదలని వ్యక్తిత్వం అబ్బాస్ ది అని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధుసూదన్ అన్నారు. మంగళవారం అబ్బాస్ సంస్మరణ సభ నగరంలోని టీఎన్జీఓస్ ఫంక్షన్ హాల్లో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శ్రీ విద్య ల ఆధ్వర్యంలో అశేష జన సందోహం మధ్య జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ... అధికారం ఉన్నప్పుడు అందరూ ఉంటారని, పార్టీ అధికారంలో లేకున్నా అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో అబ్బాస్ ముందుకు సాగాడన్నారు. అబ్బాస్ లాంటి అనుచరుడు నాగరాజుకు దొరకడం అదృష్టమన్నారు. 2014 నుండి 2023 వరకు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది పదవులు అనుభవించారు. పెద్ద పెద్ద నాయకులు అయ్యారు కానీ అబ్బాస్ ఏ పదవి పొందలేదన్నారు. వారు అధికారం పోగానే పార్టీ మారారు. కానీ అబ్బాస్ మారలేదన్నారు. నిబద్ధత కలిగిన కార్యకర్త అబ్బాస్ అని, ఇలాంటి వారు పార్టీలో అరుదుగా ఉంటారన్నారు. అజయ్ మంత్రిగా ఉన్నప్పుడు అందరూ అయన పక్కన చేరారు. కానీ అధికారం లేకపోయినా ఇంతమంది సంస్మరణ సభకు రావడం మామూలు విషయం కాదన్నారు. కేసీఆర్ వద్ద నుండి సామాన్య కార్యకర్త వరకు అందరిని ఈ ప్రభుత్వం



ఇబ్బందులు పెడుతుందన్నారు. మళ్ళీ పార్టీని అధికారం లోకి తేవడమే అబ్బాస్ కు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ....దేవుడు ఒక్కడే అని నమ్మిన వ్యక్తి అబ్బాస్ అన్నారు. మైనారిటీ కులంలో పుట్టినా వినాయక చవితి, బతుకమ్మ లాంటి పండుగలు సైతం ఘనంగా చేసేవాడన్నారు. అబ్బాస్ ను నేను ఎప్పుడు తమ్ముడు గానే చూశాను. మన వెంట ఉన్నవారికి మనం ఎంతైనా చేయాలనే తలంపుతో ఈ కార్యక్రమంకు పునుకున్నానన్నారు. మాజీ మంత్రి అజయ్ జ్వరంతో బాధపడుతూ ఇక్కడికి రాలేకపోయారన్నారు. నన్ను అరెస్ట్ చేసి జైల్లో పెడితే రాష్ట్ర, జిల్లా పార్టీలు నాకు అండగా ఉండి మనోధైర్యం కల్పించారన్నారు. అబ్బాస్ ను, నన్ను కాంగ్రెస్ పార్టీ వారు అనేక ఇబ్బందులకు గురి చేశారు. వారి మూలానే అబ్బాస్ అనారోగ్యం పాలయ్యాడన్నారు. ప్రాణాలనైనా వదులుకుంటాం కానీ వెన్నుచూపే నైజం మాదికాదన్నారు. అబ్బాస్ కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకుంటానన్నారు.

ఈ సభలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాఘభూషణం,మాజీ గ్రంధాలయ చెర్మన్ ఖమర్ ,కార్పొరేటర్లు, కర్నాటి కృష్ణ, శ్రీవిద్య ,మక్బూల్,కూరాకుల వలరాజు,బిరెడ్డి నాగచేంద్ర రెడ్డి మాట్లాడు తూ... అబ్బాస్ లాంటి కార్యకర్త మన పార్టీలో ఉండడం మన అదృష్టమన్నారు. ఈ సభలో నాయకులు బచ్చు విజయ్ మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మొరళి,కార్పొరేటర్లు జ్యోతి రెడ్డి ,పల్లా రోజ్ లీనా,మచ్చా నరేందర్ ,తాజుద్దీన్ ,శంషుద్దీన్ ,మెంతుల శ్రీశైలం ,కొప్పెర నర్సింహారావు , వీరు నాయక్ ,అమరాగాని వెంకన్న ,కొల్లు పద్మ ,సకీనా,సిద్ధసాబ్ ,పాలడుగు పాపారావు ,దడాల రఘు ,డోన్ వాన్ రవి ,పిన్ని కోటేశ్వరావు ,బోజెడ్ల రాంమోహన్ ,జిల్లా వ్యాప్తంగా ఉన్ననాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుంది :ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి








సి కె న్యూస్ ప్రతినిధి

మిర్యాలగూడలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే లిబత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు...

పలువురు సీనియర్ ప్రభుత్వ ప్రైవేటు,వైద్యులను సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సన్మానించారు...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు...

కనిపించే దేవులుగా వైద్యులను ప్రజలు నమ్ముతారని వారి నమ్మకాన్ని ఉమ్ము కాకుండా నిస్వార్ధ సేవలు అందించి పేదవారికి మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు...

కోవిడ్ సమయంలో కనపడని శత్రువుతో యుద్ధం చేసిన యోధులు వైద్యులని కొనియాడారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మెరుగైన వైద్యం పేదలకు అందేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు.

ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసే క్రమంలో వంద పడకలతో నిర్మిస్తున్న నూతన భవనాన్ని తాము అధికారంలోకి వచ్చిన తరువాత 200 పడకల ఆసుపత్రిగా పెంచి నిర్మాణం భయపడుతున్నామన్నారు

నియోజకవర్గంలో పీజీ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ పెద్దలను ఒప్పించి తెప్పించామన్నారు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు అనుమతులు తీసుకువచ్చామని,త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు

వైద్యులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు

మిర్యాలగూడ చరిత్రలోనే మొట్టమొదటిసారి డాక్టర్స్ డే ను నిర్వహించి సీనియర్ వైద్యులను సన్మానించడం పట్ల వైద్యులు ఎమ్మెల్యేను అభినందించారు...

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రైవేట్,ప్రభుత్వ వైద్యులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్) జులై 01,నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద టేకులపల్లి మండలానికి కేటాయించిన కంది విధానాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య కోయగూడెం గ్రామ రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. మండలానికి 21 క్వింటాల్ కంది విత్తనాలు కేటాయించినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. కంది విత్తనాలు కోయగూడెం గ్రామ రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఆఫీసులో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, విత్తనాలను భూమిలో వేయడానికి మాత్రమే ఇచ్చినందున వాటిని రైతులు భూమిలో విత్తుకోవాలని తెలిపారు. కంది విత్తనాలు పురుగు మందుతో విత్తనశుద్ధి చేసి వచ్చాయని కనుక తినడానికి వాడరాదని రైతులకు వ్యవసాయాదికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ లాల్ చాంద్, ఏఓ అన్నపూర్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులూ పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి...

- సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పై విజ్ఞాపన...
- సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో జీవో జారీ విడుదల చేయనున్నట్లు హామీ

పెబ్బేరు జులై01 (సి కే న్యూస్)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ నూతన భవన నిర్మాణంపై విజ్ఞాపన సమర్పించడంతో...సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలోనే భవన నిర్మాణాలకు సంబంధించిన జీవో విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహ,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంటు



సభ్యులు డాక్టర్ మల్లు రవి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టర్స్ డే రోజున డాక్టర్ సుశీలకు ఘన సన్మానం



పలమనేరు జూలై 1 సికే న్యూస్: డాక్టర్స్ డే అయిన, ఈ రోజున, పలమనేర్ లో, గడచిన 30 సంవత్సరాల నుండి విశిష్ట సేవలు అందిస్తూ...అతి తక్కువ అవుట్ పేషంట్ ఫీజు 30 రూపాయలు మాత్రమే వసూలు చేస్తూ....ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ఎస్ సుశీల గారిని, ఈరోజు, పలమనేర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ నేషనల్ సెక్రెటరీ పి మధు మోహన్ రావు, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో, డాక్టర్ సుశీలకు ఘన సన్మానం చేయడం జరిగింది.

మధు మోహన్ రావు మాట్లాడుతూ....వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి మరియు అందిస్తున్న డాక్టర్ సుశీలను సత్కరించడం మేము చేసుకున్న అదృష్టమని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఈ మధుమోహన్రావు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్స్ కు ఘనంగా సన్మానం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 01, డాక్టర్స్ డే సందర్భంగా భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ ఎన్నో ఏళ్లుగా ఎనలేని సేవలు అందిస్తున్నటువంటి ప్రముఖ వైద్యులు డాక్టర్ మోహన్ రావు ని, డాక్టర్ రవి కుమార్ ని,డాక్టర్ అజిత్ రెడ్డి ని, డాక్టర్స్ అక్కినేని లోకేష్ దంపతులను, డాక్టర్స్ పవన్ రెడ్డి దంపతులను గౌరవంగా శాలువాతో సత్కరించి, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేక ప్రతిమను అందించి ఘనంగా సన్మానించారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో.... టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, ఓబీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, మాగపు రాజు, ఆర్జి సోషల్ మీడియా నియోజకవర్గం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి రావుల ఆర్థిక సాయం



**పెబ్బేరు జూలై01 (సి కే న్యూస్)**నిరుపేద మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే..పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన నేశ బాలరామ్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.మంగళవారం బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రావుల చంద్రశేఖర్ రెడ్డి పంపించిన 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.అలాగే ఆర్.బి. ఆంజనేయులు సాగర్ 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు,నాయకులు రాజశేఖర్,వడ్డే ఈశ్వర్,వేణు రెడ్డి,గట్టయ్య,పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి,రాములు మన్నెం తదితరులు పాల్గొన్నారుద

## గుడ్ న్యూస్ స్కూల్లో ఘనంగా జరిగిన ప్రెసెస్ డే పార్టీ.....

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫాదర్ జయరాజు....
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన భరతనాట్యం....






**తల్లాడ/ జులై 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఏన్కూర్ మండల పరిధిలోని గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఏర్పాటుచేసిన ప్రాసెస్ డే పార్టీని ప్రిన్సిపాల్ సిస్టర్ అమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఇందులోని భాగంగా విద్యార్థులచే రకరకాల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ జయరాజు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఫాదర్ జయరాజు మాట్లాడుతూ చదువు అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక భాగముగా అలవార్చుకుని మన కాళ్ళ మీద మనం నిలబడాలి అంటే చదువు అనేది చాలా అవసరమని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సిస్టర్ జోస్లీనా, సూపర్ ఇయర్ సిస్టర్ రత్న, ప్రిన్సిపాల్ సిస్టర్ అమల,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తేజ, కిరణ్, లక్ష్మీనారాయణ, ప్రేమ్, ఇందిరా, కావ్య, కల్పన, వెంకటలక్ష్మి, అంజలి, సృజకల, జ్యోతి, వరలక్ష్మి,శైలజ,తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు



**తల్లాడ జులై 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టరుకు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సమ్మె నోటీసును ఆశా వర్కర్లు అందజేశారు ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సిఐటియు యూనియన్ నాయకురాలు తాళ్లరాణీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తూ 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని జులై 9న రైతులు వ్యవసాయ కార్మికులు సంఘటిత అసంఘటితంగా రంగాల కార్మికులు జరప తలపెట్టిన సమ్మెకు తల్లాడ మండల ప్రజలందరూ మద్దతు తెలిపి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అన్నారు సమ్మె నోటీసు అందజేసిన వారిలో ఎం అన్నమ్మ పి వేణి జే శాంతమ్మ పి సరిత శాంత విజయ తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు...






- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి
- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -01:**ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు.

మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు.

ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు.

ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు.

అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు.

కార్యక్రమంలో లిడి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఎ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీరామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి,యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి....





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి
- మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -01:**
కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు.



ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు.

పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు.

కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# జూలై 8 లోపు ఇంగ్లీష్ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి.....

**భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -01:**
జూలై 8 లోపు ఇంగ్లీష్ కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థినులకు ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు ఇంగ్లీషు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ గా (01) పని చేయుటకు ఆసక్తి గల లేడీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తులు జూలై 8 సాయంత్రం 5.00 గంటల లోపు కార్యాలయ పని వేళల్లో ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం (ఐడిఓసి, వివి పాలెం రూమ్ నెంబర్ ఎస్ 30) ఖమ్మం నందు సమర్పించాలని, గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, కాంట్రాక్టు, రెసిడెన్షియల్ టీచర్ నియామకం ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మారిన చంద్రబాబు వ్యూహం..
# అందుకే 2029

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ సవరించుకున్నారా? అన్న చర్చ జరుగుతోంది. విజన్ 2047 పేరుతో 25 ఏళ్ల సుదీర్ఘ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చంద్రబాబు.. ఇప్పుడు 2029 టార్గెట్ తోనే పనిచేస్తున్నారని అంటున్నారు. ఆదివారం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో చంద్రబాబు 2029 లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సాధారణంగా 25, 30 ఏళ్లు తానే సీఎం అన్నట్లు మాట్లాడే చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదేళ్ల తోపాటు మరో ఐదేళ్లు చాలు అన్నట్లుగా ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది.టార్గెట్ 2029 అన్నట్లే తన నిర్ణయాలు ఉంటాయని ఆదివారం నాటి సమావేశంలో చంద్రబాబు ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాత్రం తమ ప్రభుత్వం మరో 25 ఏళ్లు ఉండాలని కోరుకుంటున్నారు. తమ పొత్తును ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని చెబుతున్నారు. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే చాలు అన్నట్లు మాట్లాడటమే అందరినీ ఆలోచనలకు గురిచేస్తోంది. ఎప్పుడూ సుదీర్ఘ లక్ష్యాలు నిర్దేశించుకుని మాట్లాడే చంద్రబాబేనా? ఇలా మాట్లాడుతుంది అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు.

అయితే చంద్రబాబు తన టార్గెట్ సవరించుకోడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజన్ 2020 పేరుతో పనిచేసిన చంద్రబాబు ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 నిర్దేశించుకున్నారు. అయితే ఆయన వయసు దృష్ట్యా 25 ఏళ్లు లక్ష్యంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు 25 ఏళ్లు ప్రణాళిక పెట్టుకోవడంపై మాజీ సీఎం జగన్ పలుమార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అయితే తనను వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం పలుమార్లు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే స్థిరమైన అభివృద్ధి సాధించకవచ్చని పిలుపునిస్తున్నారు.


మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైసీపీ నేతల అరెస్టు పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అదుపు చేసేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మరోవైపు తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా..' అంటూ వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన వ్యూహాన్ని మార్చుకున్నారని అంటున్నారు. సుదీర్ఘ ప్రణాళికతో 20, 30 ఏళ్లు అధికారం అంటే ఉపయోగం లేదని భావిస్తున్న చంద్రబాబు ముందుగా ఐదేళ్లు.. తర్వాత మరో ఐదేళ్లు అన్న నినాదాన్ని తలకెత్తుకున్నట్లు చెబుతున్నారు.


ప్రస్తుతం ఐదేళ్ల పాలనలో ఏడాది పూర్తయిందని, ఇంకా నాలుగేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో 2029 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలన్న టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తాను ఒక్కడే కాకుండా, ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా కలిసికట్టుగా పనిచేస్తేనే అధికారం వస్తుందని అంటున్న చంద్రబాబు.. తన దారిలో అడ్డుగా నిలిచే ఎమ్మెల్యేలను వదులుకుంటానని ఘాటు వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే కుమారుడు లోకేశ్ కి అధికార బదిలీ చేయడం సాధ్యమవుతుందన్న ఆలోచన కూడా ఇందులో ప్రధానమంటున్నారు. దీంతో చంద్రబాబు విజన్ 2047కి ముందు టార్గెట్-2029 నిర్దేశించుకున్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు..
# వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

### వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

### ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

### టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

# బెడ్‌పై జాన్వీ మతి చెడే భంగిమలు



యాషికా ఆనంద్ డ్రామా హింట్‌తో అద్భుతమైన లుక్‌ను పంచుకున్నారు



నేటి జెన్ జెడ్ కిడ్స్ లో జాన్వీ కపూర్ స్టైల్ వేరు. ఈ భామ తన కోస్టార్స్ కంటే అన్నిటిలో అడ్వాన్స్ డ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు స్టన్నింగ్ ఫ్యాషన్ సెన్స్, మేకోవర్ తో కట్టి పడేస్తుంది. స్టైల్ ఐకాన్ అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ జెన్ జెడ్ బ్యూటీ మరోసారి తనదైన స్టైల్ ఎలివేషన్ తో మతులు చెడగొడుతోంది. జాన్వీ టాప్ లెస్ దుస్తుల్లో కనిపించి టాప్ లేపేసింది. ఈ కపూర్ బ్యూటీ తనలోని ఇన్నర్ సొగసును ఆవిష్కరించే లోదుస్తులను ధరించింది. అయితే ఈ లోదుస్తులను కవరప్ చేస్తూ, బ్లాక్ కలర్ కోట్ ని కూడా జాన్వీ కపూర్ ధరించింది. ఒక ఫోటోలో జాన్వీ ఊలు జాకెట్ ని కూడా ధరించి కనిపించింది. ముఖ్యంగా బెడ్ పై రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన జాన్వీ.. రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించి హృదయాలను కొల్లగొట్టింది. ఈ ఫోజులు చూడగానే యూత్ జాన్వీ భంగిమలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని కామెంట్ చేస్తున్నారు. ఓ నెటిజన్ బెడ్ పై జాన్వీ భంగిమలు చూడగానే మతి చెడింది! అంటూ ట్వీట్ చేసాడు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరం వాట్సాపులు, సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతోంది.


కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జాన్వీ కపూర్ ఇటీవలే ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటించింది. వెంటనే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన – పెద్ది–లో అవకాశం అందుకుంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతున్న సంగతి తెలిసిందే. ఓవైపు చరణ్ తో షూటింగ్ లో పాల్గొంటూనే, మరోవైపు వరుసగా మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్లను జాన్వీ షేర్ చేస్తోంది.



క్రిస్టల్ డిసౌజా యొక్క గ్లామరస్ లుక్ అభిమానులను మంత్రముగ్ధులను చేస్తుంది

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్

ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది.



ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మీ దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్– తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.